

ఇబ్రహీంపట్నం రూరల్ : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి



శంకర్‌పల్లి :మోకిల గ్రామంలో దరఖాస్తు స్వీకరిస్తున్న డీఆర్డీవో ప్రభాకర్

# ప్రజా సంక్షేమం కోసమే ప్రజాపాలన

- షాద్‌నగర్, కల్వకుర్తి ఎమ్మెల్యేలు శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి
- దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



కడ్తాల్ గ్రామంలో దరఖాస్తులను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

షాద్‌నగర్‌రూరల్, జనవరి 04: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, నిరుపేదల ఆర్థిక ఎదుగుదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో పర్యటించి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి పార్టీలకు అతీతంగా ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధిలు, అధికారులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

కడ్తాల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కడ్తాల్, పల్లెచెల్కతండా, కొండ్రిగానిబోడుతండా, చరికొండ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ప్రభుత్వం అభయహస్తం ద్వారా అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు ప్రతి దరఖాస్తు రశీదును కచ్చితంగా ఇవ్వాలని సూచించారు.

**పరిశీలించి డీఆర్డీవో**

శంకర్‌పల్లి : ప్రజా పాలనలో భాగంగా మండలంలోని మోకిల గ్రామంలో దరఖాస్తులను డీఆర్డీవో ప్రభాకర్ పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో 3,4,15 వ వార్డులలో దరఖాస్తులను చైర్‌పర్సన్ విజయలక్ష్మి స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమిత్ర, ఎంపీడీవో వెంకయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్ శ్వేత, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



ఆమనగల్లు : పోలేపల్లి గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ బలరాం, ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్

**ఆమనగల్లు** : ఆమనగల్లు మున్సిపాలిటీలోని 13,14,15 వార్డుల్లో , మండల పరిధిలో పోలేపల్లి గ్రామంలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వగ్గు బాల్‌రాం, ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, కమిషనర్ శ్యామ్ సుందర్, ఏఈలు సీతారం, కృష్ణయ్య, ఎంపీవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ చౌరస్తాలో అవగాహన కల్పిస్తున్న కళాకారులు



చేవెళ్లటౌన్: ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

చేవెళ్లటౌన్ : చేవెళలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కారోబార్ నరేందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

**ప్రజాపాలనపై కళాకారుల అవగాహన**

తుర్కయంజాల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి రంగారెడ్డి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ చౌరస్తాలో ప్రజా పాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాటల ద్వారా వివరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, కళాకారుల బృందం టీం లీడర్ యాదయ్య, కళాకారులు అనిల్, కృష్ణ, బృందం తదితరులు పాల్గొన్నారు.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

ఇబ్రహీంపట్నంరూరల్ : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 6వరకు కొనసాగనుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి పాల్గొన్నారు.

**యాచారం** : మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కుర్మిద్ద గ్రామంలో ప్రజాపాలనను ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించి, గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



యాచారం: కుర్మిద్దలో ప్రజాపాలనపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి



శంకర్‌పల్లి :మున్సిపాలిటీలో దరఖాస్తు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

## చదువుతో ఎంతో ఉపయోగం



అవగాహన కల్పిస్తున్న మండల నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్

షాబాద్, జనవరి 4: సమాజంలో ప్రతి ఒక్కరికి చదువు ఎంతో ఉపయోగపడుతుందని మండల నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ఆకృతి ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ నవీత ఆధ్వర్యంలో పాఠశాలకు సక్రమంగా వెళ్లని విద్యార్థుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్, సమాజ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉంటుందని తెలిపారు. చిన్న పిల్లలు చదువుకునేలా తల్లిదండ్రులు, గ్రామ యువకులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బుయ్యని సంధ్య, ఆకృతి ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, నాయకులు మల్లికార్జున్‌గౌడ్, నర్సింహులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం



రూ.లక్ష విరాళం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కడ్తాల్, జనవరి 4 : కోరింతకుంటతండా గ్రామ పంచాయతీలో గల దాస్యతండాలో చేపట్టిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ఉప్పల ట్రస్టు తరపున రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేశ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన యాదయ్య ఇంటి నిర్మాణానికి ట్రస్టు ద్వారా సిమెంట్ బస్తాలను వితరణ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శేఖర్‌యాదవ్, సక్రియ, బీమానాయక్, రమేశ్‌నాయక్, బక్కానాయక్, గోపాల్, దస్రు, రవి, వినోద్, భాస్కర్, చంద్రయ్య, గోపి, బిల్యా పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తుర్కయంజాల్, జనవరి 4: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎయిర్‌వాటర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ హైదరాబాద్ హెడ్ జయరామన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని షైన్ స్వచ్ఛంద సంస్థ స్కిల్ సెంటర్ ఎయిర్‌వాటర్ ప్రైవేట్ లిమిటెడ్, షైన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 40 మంది మహిళలకు టైలరింగ్, బ్యూటీ కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం సర్టిఫికెట్లను అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 91827 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962